

రాయలసీమ దరువు

APTEL/26/A7874

www.rayalaseemadaruvu.com

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

నూతనంగా వెలువడుతున్న 'రాయలసీమ దరువు' తెలుగు దినపత్రికలో పని చేయుటకు విలేకరులు కావలెను.

చట్టాలపై అవగాహన ఉండి రాజకీయ విశ్లేషణ, సమస్యల పట్ల అవగాహన, వినూత్న శైలిలో వార్తలు రాయగలిగే వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి

94940 39030
85010 70080

ప్రచురణ : శ్రీ సత్యసాయి /అనంతపురం | ఎడిటర్ : ఎనుముల కుల్లాయప్ప | మంగళవారం 29 సెప్టెంబరు 2026 | సంపుటి : 01, సంచిక : 09 | పేజీలు : 04, వెల రూ.2

బంగాళాఖాతంలో మరో వాయుగుండం - ఏపీకి వర్ష సూచన



వాయుగుండం ప్రభావంతో కోస్తాంధ్ర, రాయలసీమలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశముంది.

గంటకు 30 - 40 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశమున్నట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

ఢిల్లి : బంగాళాఖాతంలో మరో వాయుగుండం ఏర్పడింది. మయన్మార్ - అండమాన్ మధ్య ఇది ఏర్పడినట్లు వాతావరణశాఖ తెలిపింది. రాగల 12 గంటల్లో ఇది తీవ్ర వాయుగుండంగా మారే అవకాశముంది. ప్రస్తుతం అండమాన్‌లోని మాయాబందర్‌కి 580 కి.మీ దూరంలో తూర్పు ఈశాన్యంగా కేంద్రీకృతమై ఉత్తర వాయవ్యంగా బంగ్లాదేశ్ వైపు పయనిస్తోంది. 72 గంటల్లో ఈశాన్య బంగాళాఖాతం - బంగ్లాదేశ్ మధ్య ఇది తీరం దాటే అవకాశముంది. మిగతా..2లో

తెలంగాణపై ఎల్ నినో ప్రభావం



సాధారణం కంటే 3 నుంచి 4 డిగ్రీలు పెరిగిన ఉష్ణోగ్రతలు

నిజామాబాద్, మహబూబ్‌నగర్‌లో 35 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత

రానున్న రెండు రోజుల్లో మరింత పెరగనున్న ఎండలు

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే అధికంగా నమోదవుతున్నాయి. ఎల్ నినో ప్రభావం కారణంగా పగటి ఉష్ణోగ్రతలు 3 నుంచి 4 డిగ్రీల మేర ఎక్కువగా రికార్డవుతున్నాయి. ఫలితంగా రాష్ట్ర ప్రజలు అకాల వేడితో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిజామాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో గరిష్ఠంగా 35 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇది సాధారణం కంటే 4 డిగ్రీలు అధికం. మిగతా..2లో

ఆక్వా రైతులకు విద్యుత్ భరోసా..
రూ.55 కోట్లతో సబ్‌స్టేషన్
ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి



- ఆక్వా రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం విద్యుత్ మౌలిక వసతులను బలోపేతం చేస్తోందని ఏపీ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు.
- పశ్చిమ గోదావరి జిల్లా గోపవరంలో రూ.55 కోట్లతో నిర్మించిన 220/33 కేవీ సబ్‌స్టేషన్‌ను ఆయన ప్రారంభించారు.

పశ్చిమ గోదావరి: ఆక్వా రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం

అహర్నిశలు మంగళగిరి ప్రజల గురించే ఆలోచిస్తా

- మంగళగిరి నియోజకవర్గం కుంచనపల్లిలో 'మన ఇల్లుమన
- లోకేశ్ 'కార్యక్రమంలో 372 మందికి శాశ్వత ఆస్తి హక్కుల పట్టాలను లోకేశ్ పంపిణీ చేశారు.
- ఇప్పటికే రెండు విడతల్లో 5,636 మందికి పట్టాలిచ్చామని ఆయన తెలిపారు.



అమరావతి : మంగళగిరి ప్రజలకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు సొంత నిధులు కూడా ఖర్చు చేస్తున్నట్లు మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. ప్రజలిచ్చిన మెజార్టీతోనే నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నానని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ఇదే మెజార్టీ పునరావృతం కావాలని ఆకాంక్షించారు. మంగళగిరి నియోజకవర్గం కుంచనపల్లిలో మిగతా..2లో

చిత్తూరు జిల్లాలో మరోసారి ఏనుగుల సంచారం..
అధికారులను అప్రమత్తం చేసిన పవన్ కల్యాణ్



- చిత్తూరులో సంచరిస్తున్న ఏనుగులను అడవిలోకి మళ్లించాలని పవన్ కల్యాణ్ ఆదేశం
- ఆపరేషన్ కోసం ముసలమడుగు నుంచి కుంకీ ఏనుగులను తీసుకురావాలని సూచన
- పంట నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం అందించాలని స్పష్టం
- మానవ-ఏనుగు ఘర్షణలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం

అమరావతి : చిత్తూరు జిల్లాలోని పలు గ్రామాల్లో సంచరిస్తూ ప్రజలను, రైతులను భయాందోళనలకు గురిచేస్తున్న ఏనుగుల గుంపును

భారీగా తగ్గిన బంగారం, వెండి ధరలు



- భారత, అంతర్జాతీయ కమోడిటీ మార్కెట్లలో ఇవాళ బంగారం, వెండి ధరలు ఊహించని విధంగా భారీగా కుప్పకూలాయి.
- ఎంసీఎక్స్ ట్రేడింగ్‌లో బంగారం 10 గ్రాములకు రూ.3,214 తగ్గగా, వెండి కేజీకి రూ.6,661 క్షీణించింది.

ఆంధ్రజ్యోతి, సెప్టెంబర్ 28: భారత, అంతర్జాతీయ కమోడిటీ మార్కెట్లలో ఇవాళ (సోమవారం) బంగారం, వెండి ధరలు ఊహించని విధంగా భారీగా కుప్పకూలాయి.

విద్యార్థులకు ఊరట- ఆరో తరగతికి
త్రిభాషా విధానం నుంచి మినహాయింపు

- ఇప్పటికే భాషలు ఎంచుకున్న విద్యార్థులకు ఇబ్బందులపై కేంద్రం కమిటీ ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశం
- సీబీఎస్ఈ పరిధిలో దాదాపు 99 శాతం పాఠశాలల్లో మూడో భాష అమలవుతోందన్న కేంద్రం



ఢిల్లి : సీబీఎస్ఈ పాఠశాలల్లో చదువుతున్న ఆరో తరగతి విద్యార్థులకు సుప్రీంకోర్టు ఊరటనిచ్చింది. ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఆరో తరగతి చదువుతున్న విద్యార్థులకు త్రిభాషా విధానం నుంచి మినహాయింపు ఇవ్వాలని కేంద్రం, సీబీఎస్ఈని ఆదేశించింది. ఇప్పటికే ఏడో, ఎనిమిది, తొమ్మిదో తరగతి విద్యార్థులకు ఇచ్చిన వెసులుబాటునే ఆరో తరగతి విద్యార్థులకు కూడా కల్పించాలని సూచించింది. 2027 ఏప్రిల్ 1 నుంచి త్రిభాషా విధానాన్ని పూర్తిస్థాయిలో అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపింది. సీబీఎస్ఈ కొత్త భాషా విధానాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సోమవారం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది.

అమెరికా-చైనా కొత్త ట్రేడ్ డీల్..
పన్నులు పరస్పరం తగ్గింపు

- అమెరికా, చైనాల మధ్య సాగుతున్న వాణిజ్య చర్చల్లో భాగంగా ఇరుదేశాలు తాజాగా ఒక అంగీకారానికి వచ్చాయి.
- ఇరుదేశాలు పరస్పరం '30-ఫర్-30' పేరిట టారిఫ్ తగ్గింపు ఉత్పత్తుల జాబితాను విడుదల చేశాయి.



ఢిల్లి : సెప్టెంబర్ 28: అమెరికా, చైనాల దేశాల మధ్య సుదీర్ఘకాలంగా సాగుతున్న వాణిజ్య చర్చలు ఒక కొలిక్కి వచ్చాయి. ఇరుదేశాలు పరస్పరం '30-ఫర్-30' ఫార్ములా పేరిట టారిఫ్ తగ్గింపు ఉత్పత్తుల జాబితాను విడుదల చేశాయి. దీని ప్రకారం దాదాపు 30 బిలియన్ డాలర్ల విలువైన అమెరికన్ నాన్-సెన్సిటివ్ సరుకులపై సుంకాలు తగ్గించేందుకు చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ అంగీకరించగా, అమెరికా కూడా చైనా ఉత్పత్తులపై మిగతా..2లో

కవిత గోల్ అదేనా అందుకే ఎన్నికల బరిలోకి దిగుతున్నారా?



- బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చిన తర్వాత, ఆమె తెలంగాణ రక్షణ పేరుతో సరికొత్త రాజకీయ పార్టీని స్థాపించారు.
- యువతలో స్వయం ఉపాధి, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి స్టార్టప్‌లకు తగిన నిధులు అందించడం.

హైదరాబాద్: తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత తెలంగాణలో జరిగే అన్ని ఎన్నికలలో పోటీ చేయడానికి సిద్ధమవుతున్నారు. కవిత పోటీ చేయడం వల్ల ఏ పార్టీకి లాభం ఎవరికి నష్టం అసలు కవిత పార్టీ అనుకున్న స్థాయిలో ఓట్లను సాధిస్తుందా అన్న దానిపైన ప్రస్తుతం చర్చ జరుగుతుంది. త్వరలో జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ, తర్వాత జరగనున్న ఖైరతాబాద్ ఉప ఎన్నికల్లోనూ తెలంగాణ

బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు పేరుతో
పేదల భూములు కొల్లగొడితే ఊరుకునేది లేదు

- బహదూర్‌గూడలో బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టులో భూములు కోల్పోతున్న రైతులతో కేటీఆర్ సమావేశమయ్యారు.
- అవసరం ఉన్న మేరకు కాకుండా ఎక్కువ భూములు తీసుకొని దందా చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.



ఢిల్లి : శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కోసం సేకరించిన 5000 ఎకరాల్లో చాలా భూమి ఖాళీగా ఉందని, అక్కడ బుల్లెట్ ట్రైన్ టెర్మినల్ ఎందుకు ఏర్పాటు చేయడం లేదని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రశ్నించారు. బుల్లెట్ ట్రైన్ కు తాము వ్యతిరేకం కాదన్న ఆయన అవసరం ఉన్న మేరకు కాకుండా ఎక్కువ భూములు తీసుకొని దందా చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. పేదల భూములు కొల్లగొడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. బహదూర్ గూడా బుల్లెట్ ట్రైన్ బాధిత రైతులతో తెలంగాణ భవన్‌లో కేటీఆర్, సబితా ఇంద్రారెడ్డి, కార్తీక్ రెడ్డి, నేతలు సమావేశమయ్యారు.

ఫోటోలు తీసుకొని కేసీఆర్‌కు పంపాలి

తరాలుగా భూములు సాగు చేసుకుంటున్న తమను కబ్జాదారులు అంటున్నారని, పోలీసులతో బెదిరిస్తున్నారని రైతులు వాపోయారు. ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ తమకు పట్టాలు ఇప్పిస్తానని హామీ ఇచ్చి చేయలేదని తెలిపారు. సమావేశానికి వస్తున్న రైతుల ఫోటోలను పోలీసులు తీసుకోవడాన్ని తప్పుపట్టిన కేటీఆర్.. తులం బంగారం ఇస్తామని, నెలకు రూ.2,500 ఇస్తామని హామీలు ఇచ్చి మోసం చేస్తే వారి ఫోటోలు పోలీస్ స్టేషన్లలో పెట్టాలని మండిపడ్డారు. పోలీసులు ఫోటోలు తీస్తే ఆ పోలీసుల ఫోటోలు తీసుకొని కేసీఆర్‌కు పంపాలని రైతులకు సూచించారు. మిగతా..2లో

ఆసియా క్రీడల్లో ఈషా సింగ్‌కు వెండి పతకం..
సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు



- జపాన్‌లో జరుగుతోన్న 2026 ఆసియా క్రీడల్లో భారత షూటర్ ఈషా సింగ్ రజత పతకం సాధించింది.
- ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు.

హైదరాబాద్, సెప్టెంబర్ 28: జపాన్‌లో జరుగుతోన్న 2026 ఆసియా క్రీడల్లో భారత షూటర్ ఈషా సింగ్ రజత పతకం సాధించింది. ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. ఆసియా క్రీడల్లో మహిళల 25 మీటర్ల పిస్టల్ వ్యక్తిగత విభాగంలో భారత స్టార్ షూటర్, తెలంగాణ ముద్దుబిడ్డ హైదరాబాద్ నగరానికి చెందిన ఈషా సింగ్ వెండి పతకం సాధించడం పట్ల ముఖ్యమంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఐదుసార్లు షూటాఫ్‌లలో ఒత్తిడిని ధైర్యంగా ఎదుర్కొని, స్వల్ప తేడాతో మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

బంగాళాఖాతంలో మరో వాయుగుండం - ఏపీకి వర్ష సూచన

వాయుగుండం ప్రభావంతో కోస్తాంధ్ర, రాయలసీమలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశముంది. గంటకు 30 - 40 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశమున్నట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఇదీవలే బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం ఏర్పడి కళింగపట్నం వద్ద తీరం దాటిన సంగతి తెలిసిందే. దాని ప్రభావంతో ఉత్తరాంధ్ర జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురిశాయి.

ఆ జిల్లాలకు రెడ్ అలెర్ట్:

భారీ వర్షాలు, పెనుగాలులతో అలజడి సృష్టించిన తీవ్రవాయుగుండం కళింగపట్నానికి నైరుతి దిశలో అర్ధరాత్రి తీరం దాటినా ప్రభావం మాత్రం కొనసాగుతోంది. తీరం దాటినా కూడా తీవ్ర వాయుగుండంగానే కేంద్రీకృతమైంది. ఉత్తరాంధ్ర-ఒడిశా-ఛత్తీస్‌గఢ్ భూభాగంపై కేంద్రీకృతమై క్రమేపీ బలహీన పడుతోంది. ఈ ప్రభావంతో అల్లూరి, ఏలూరు జిల్లాలకు రెడ్ అలెర్ట్ ప్రకటించారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, అనకాపల్లి, కాకినాడ జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేశారు. 24 గంటల పాటు భారీ వర్షాలు కొనసాగే అవకాశం ఉంది. కురుస్తున్న వర్షాలకు ఉత్తరాంధ్ర సహా గోదావరి జిల్లాల్లో ఉన్న నదుల్లోకి భారీగా నీరు చేరే అవకాశం ఉంది. గడిచిన 24 గంటల్లో విశాఖలో భారీగా వర్షపాతం నమోదైంది. బంగాళాఖాతంలో వాయుగుండం ప్రభావంతో విజయనగరం జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తోన్నాయి. పలు చోట్ల వర్షాల ప్రభావంతో రహదారులు నీటమునిగాయి. ఇళ్లలోకి నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బొబ్బిలిలో వర్షం ఎడతెరిపి లేకుండా కురుస్తోంది. గురువారం ఉదయం నుంచి కుండపోతగా కురిసిన వర్షాలతో పట్టణంలోని పలు రహదారులు జలమయమయ్యాయి. ఇందిరమ్మ కాలనీ నీట మునిగింది. వరద నీరు ఇళ్లలోకి ప్రవేశించడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఆక్వా రైతులకు విద్యుత్ భరోసా.. రూ.55 కోట్లతో సబ్‌స్టేషన్ ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి

విద్యుత్ మౌలిక వసతులను బలోపేతం చేస్తోందని ఏపీ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా గోపవరంలో రూ.55 కోట్లతో నిర్మించిన 220/33 కేవీ సబ్‌స్టేషన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీ డిప్యూటీ సీఎం రఘురామకృష్ణంరాజు, ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్, ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఆక్వా రైతులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ అందించేందుకు ఈ సబ్‌స్టేషన్‌ను నిర్మించినట్లు మంత్రి గొట్టిపాటి తెలిపారు. ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్‌ను కేవలం రూ.1.50కే సబ్సిడీపై అందిస్తున్నామని చెప్పారు. రాయితీపై విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం రూ.1,200 కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. జోన్లతో సంబంధం లేకుండా ఆక్వా రైతులకు విద్యుత్ రాయితీ అందిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా రూ.6 వేల కోట్లతో సబ్‌స్టేషన్ల నిర్మాణం జరుగుతోందని మంత్రి గొట్టిపాటి తెలిపారు. విద్యుత్ డిమాండ్ పెరిగిన నేపథ్యంలో అందుకు అనుగుణంగా ఉత్పత్తిని పెంచామని చెప్పుకొచ్చారు. పీక్ అవర్స్‌లో అవసరమైతే తక్కువ ధరకే బహిరంగ మార్కెట్ నుంచి విద్యుత్ కొనుగోలు చేస్తున్నామని వివరించారు. ఆక్వా రైతులకు నిరంతర సరఫరా నిలిపివేసే ప్రసక్తే లేదని మంత్రి స్పష్టం చేశారు. ఎల్‌నినో ప్రభావంతో విద్యుత్ డిమాండ్ గణనీయంగా పెరిగిందని, అయినప్పటికీ డిమాండ్‌కు తగినట్లుగా సరఫరా కోసం చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో విద్యుత్ రంగం వెనుకబడిందని విమర్శించారు. గతంలో ప్రతి ఆరు నెలలకు ఏదో ఒక రూపంలో ఛార్జీలు పెంచారని ఆరోపించారు. తమ ప్రభుత్వం మాత్రం విద్యుత్ ఛార్జీలు పెంచకుండా ట్రూ డౌన్ చేశామని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు.

తెలంగాణపై ఎల్ నినో ప్రభావం

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 34 డిగ్రీల ఉష్ణోగ్రత రికార్డు కాగా, హైదరాబాద్‌లో సాధారణ ఉష్ణోగ్రత 31.8 డిగ్రీలకు బదులుగా ప్రస్తుతం 34 డిగ్రీలుగా నమోదవుతోంది. ఎల్ నినో ప్రభావం వల్లే వాతావరణంలో ఈ మార్పులు చోటుచేసుకుంటున్నాయని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. రానున్న రెండు రోజుల్లో ఉష్ణోగ్రతలు మరో 2 డిగ్రీల మేర పెరిగే అవకాశం ఉందని వారు హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

ఆసియా క్రీడల్లో ఈషా సింగ్‌కు వెండి పతకం.. సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు

బంగారు పతకాన్ని కోల్పోయినా ఆమె ప్రదర్శన అద్భుతమని ప్రశంసించారు. ఈషా సింగ్ పోరాట స్ఫూర్తి క్రీడాలోకానికి ఆదర్శమని పేర్కొన్నారు. భవిష్యత్తులో అంతర్జాతీయ వేదికలపై మరెన్నో గొప్ప విజయాలు అందుకొని దేశ ప్రతిష్ఠను, తెలంగాణ కీర్తిని చాటాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. ఆసియా క్రీడాల్లో (సోమవారం) జరిగిన ఫైనల్ పోరులో బ్రై బ్రేకర్‌లో చైనా షూటర్ జియావో చేతిలో ఈషా సింగ్ ఓడిపోయింది. స్వర్ణం కోసం చివరి వరకు పోరాడిన ఈషా.. బ్రై బ్రేకర్‌లో మాత్రం 2-3 తేడాతో పరాజయం పాలై.. రజత పతకాన్ని సొంతం చేసుకుంది. ఫైనల్లో మొత్తం ఆరు షూటాఫ్‌లను ఈషా సింగ్ ఎదుర్కొంది. ఇందులో నాలుగు సిల్వర్, బ్రాంజ్ కోసం జరిగిన పోరు కాగా.. మరో రెండు షూటాఫ్‌లు స్వర్ణం కోసం జరిగాయి. అయితే ఒక్క షాట్ తేడాతో స్వర్ణాన్ని చేజార్చుకున్న ఈషా సింగ్.. వెండి పతకంతో సరిపెట్టుకుంది.

అమెరికా-చైనా కొత్త ట్రేడ్ డీల్.. పన్నులు పరస్పరం తగ్గింపు

సడలింపులను ప్రకటించింది. అయితే, అమెరికా నుంచి చైనా అత్యధికంగా దిగుమతి చేసుకునే సోయాబీన్స్‌ని ఈ సుంకాల మినహాయింపు జాబితా నుంచి చైనా మినహాయించింది. చైనా ప్రభుత్వ రంగ సంస్థలు కొనుగోళ్లు పెంచినప్పటికీ, ప్రైవేట్ ప్రాసెసింగ్ సంస్థలు 10శాతం అదనపు పన్నును తట్టుకోవడం కష్టమని మార్కెట్ నిపుణులు భావిస్తున్నారు. ధరల పరంగా బ్రెజిల్ మొదలైన ఇతర దేశాలతో పోలిస్తే అమెరికా సోయాబీన్స్ రేటు ఎక్కువగా ఉండటమే దీనికి కారణం. చైనా ఉత్పత్తులకు అమెరికా ఇచ్చిన మినహాయింపులు వాషింగ్టన్ విడుదల చేసిన 77 వస్తువుల జాబితాలో చైనాకు చెందిన పలు గృహోపకరణాలు ఉన్నాయి గృహోపకరణాలు: మైక్రోవేవ్ ఓవెన్లు, కాఫీ మేకర్లు, టోస్టర్లు, ఎలక్ట్రిక్ షేవర్లు ఇతర వస్తువులు: బాణాసంచా, బొమ్మలు, టేబుల్‌వేర్, పరుపులు/బెడ్‌షీట్లు, ప్లే స్కూల్ వస్తువులు, క్రీడా సామగ్రి 'ట్రేడ్ కౌన్సిల్' ఏర్పాటు.. భవిష్యత్ కార్యాచరణ అదనపు ద్వైపాక్షిక మండలి: వాణిజ్య సంబంధాలను పునరుద్ధరించడానికి ఇరుదేశాలు ఒక ప్రత్యేక'ట్రేడ్ కౌన్సిల్ (ట్ఱీుఎవ జఁశీబఅఎఱశ్రీ)' ఏర్పాటుకు అంగీకరించాయి. 30 బిలియన్ డాలర్ల లక్ష్యం: ద్వైపాక్షికంగా వి30 బిలియన్ల విలువైన వ్యాపారాన్ని క్రమబద్ధీకరించి నిలకడైన ఆర్థిక సంబంధాలను కొనసాగించడమే ఈ కౌన్సిల్ మొదటి బాధ్యత. వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు లక్ష్యాలు: సిసిపి ప్రభుత్వ రంగ సంస్థలైన ూఅఅశీవ్రతీుఅఅ, జూఖీజూ ఇప్పటికే 12 మిలియన్ మెట్రిక్ టన్నుల అమెరికన్ సోయాబీన్స్‌ను కొనుగోలు చేశాయి. ఇది అమెరికా ఆశిస్తున్న వార్షిక 25 మిలియన్ టన్నుల లక్ష్యంలో దాదాపు సగం.

శిఖరాగ్ర సమావేశం ఫలితాలు

వాషింగ్టన్‌లో యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ మధ్య జరిగిన దౌత్య భేటీ తర్వాత ఈ నిర్ణయాలు వెలువడ్డాయి. టారిఫ్ సడలింపులతో పాటు పరిజ్ఞాన భద్రత, ఇరుదేశాల మధ్య విమాన సర్వీసుల పెంపు తదితర అంశాలు ఉన్నాయి.

భారీగా తగ్గిన బంగారం, వెండి ధరలు



ఎంసీఎక్స్ ట్రేడింగ్‌లో బంగారం 10 గ్రాములకు రూ.3,214 తగ్గగా, వెండి కేజీకి రూ.6,661 క్షీణించింది. అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో బ్రెంట్ క్రూడాయిల్ ధర బ్యారెల్‌కు వి108 దాటడం వల్ల మార్కెట్‌లో మళ్లీ ద్రవ్యోల్బణ భయాలు మొదలయ్యాయి. మరోవైపు, చమురు ధరల పెరుగుదలతో ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడానికి 'యుఎస్ ఫెడరల్ రిజర్వ్' అక్టోబర్ సమావేశంలో వడ్డీ రేట్లను మరో 25 బేసిస్ పాయింట్లు పెంచవచ్చనే ఊహాగానాలు పెరిగాయి. వడ్డీ రాబడి ఇవ్వని బంగారం, వెండిపై ఇది తీవ్ర ప్రభావం చూపింది. అమెరికా 10 ఏళ్ల బాండ్ ఈల్డ్‌లు, 30 ఏళ్ల బాండ్ ఈల్డ్‌లు భారీగా పెరిగాయి. బాండ్ల ద్వారా ఎక్కువ రాబడి వస్తుండటంతో ఇన్వెస్టర్లు గోల్డ్ నుంచి బాండ్ల వైపు పెట్టుబడులను తరలిస్తున్నారు.

బలపడిన డాలర్ ఇండెక్స్

వడ్డీ రేట్లు పెరుగుతాయన్న అంచనాలతో యూఎస్ డాలర్ ఇండెక్స్ రెండు నెలల గరిష్ఠానికి చేరుకుంది. డాలర్ బలపడితే ఇతర కరెన్సీల రూపంలో బంగారం కొనుగోలు చేయడం ప్రియంగా మారుతుంది, దీనివల్ల డిమాండ్ తగ్గి ధరలు పడిపోతాయి. సాధారణంగా భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు ఉన్నప్పుడు సురక్షితమైన పెట్టుబడిగా బంగారానికి డిమాండ్ పెరుగుతుంది. కానీ ఈసారి చమురు ధరల పెంపు వల్ల ఫెడ్ వడ్డీ రేట్లు మళ్లీ పెరిగే అవకాశం ఉండటంతో, బాండ్ ఈల్డ్‌లు, డాలర్ ఇండెక్స్ బలంగా మారి బంగారం, వెండి ధరలను కిందకు లాగుతున్నాయి. ముందస్తుగా ఈ వారం రాబోయే యూఎస్ ఉద్యోగాలు, ద్రవ్యోల్బణ డేటా ఆధారంగా బంగారం తదుపరి దిశ నిర్ధారణ కానుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

అహర్నిశలు మంగళగిరి ప్రజల గురించే ఆలోచిస్తా

మొదటి పేజి తరువాయి

'మన ఇల్లుమన లోకేశ్' కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా లోకేశ్ 372 మందికి ఉచితంగా శాశ్వత ఆస్తి హక్కుల పట్టాలను పంపిణీ చేశారు. తాను 53 వేల మెజార్టీ అడిగితే 93 వేల ఓట్ల మెజార్టీ ఇచ్చారని లోకేశ్ పేర్కొన్నారు. అహర్నిశలు మంగళగిరి ప్రజల గురించే ఆలోచిస్తానని చెప్పారు. నియోజకవర్గంలో పట్టాల సమస్యను పరిష్కరిస్తానని ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు. ఇప్పటికే రెండు విడతల్లో 5636 మందికి పట్టాలిచ్చామని, రూ.2 వేల కోట్ల విలువైన భూములకు ఆస్తి హక్కులు కల్పించామని ఆయన తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తాం : మంగళగిరి నియోజకవర్గంలో 80 శాతం పట్టాల సమస్య పరిష్కారమైందని లోకేశ్ వివరించారు. కేంద్ర పరిధిలోని భూముల సమస్యలపై కూడా సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపారు. 2029



నాటికి అర్హులందరికీ పట్టాలు అందిస్తామని స్పష్టం చేశారు. మంగళగిరిలో పునాది వేసిన ఈ కార్యక్రమాన్ని విశాఖ, విజయవాడతో పాటు రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయనున్నట్లు వివరించారు. త్వరలో విజయవాడలో 24 వేల ఇంటి పట్టాలు అందిస్తామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పట్టుదల, నిబద్ధతో పని చేస్తున్నామని లోకేశ్ చెప్పారు . మంగళగిరిలో త్వరలో 100 పడకల ఆసుపత్రిని అందుబాటులోకి తెస్తామన్నారు. 2029లోపు నియోజకవర్గంలో ప్రతి ఇంటికీ గ్యాస్, తాగునీరు, భూగర్భ డ్రైనేజీ కనెక్షన్ ఇస్తామని హామీ ఇచ్చారు. దేశంలోనే ఏ పాఠశాల లేని విధంగా నిడమర్రు స్కూల్‌ను తీర్చిదిద్దామని గుర్తు చేశారు. ఈ స్కూల్ తరహాలో మిగతా పాఠశాలలను తీర్చిదిద్దుతామని లోకేశ్ వెల్లడించారు. నేను 53 వేల మెజార్టీ అడిగితే 93 వేల ఓట్ల మెజార్టీ ఇచ్చారు. అహర్నిశలు మంగళగిరి ప్రజల గురించే ఆలోచిస్తా. పట్టాల సమస్యను పరిష్కరిస్తానని ఎన్నికల్లో హామీ ఇచ్చాను. ప్రజా సమస్యల పరిష్కారానికి పట్టుదల, నిబద్ధతో పని చేస్తున్నాం. మంగళగిరిలో త్వరలో 100 పడకల ఆసుపత్రిని అందుబాటులోకి తెస్తాం. 2029లోపు మంగళగిరిలో గ్యాస్, తాగునీరు, భూగర్భ డ్రైనేజీ కనెక్షన్ ఇస్తాం.

చిత్తూరు జిల్లాలో మరోసారి ఏనుగుల సంచారం.. అధికారులను అప్రమత్తం చేసిన పవన్ కళ్యాణ్

మొదటి పేజి తరువాయి

వెంటనే అడవిలోకి సురక్షితంగా మళ్లించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖల మంత్రి పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. ఇందుకోసం ముసలమడుగు శిబిరం నుంచి కుంకీ ఏనుగులను రంగంలోకి దించాలని స్పష్టమైన సూచనలు జారీ చేశారు. సోమవారం పడిపుట్లబైలు సమీపంలో ఏనుగుల సంచారంపై అటవీ శాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. గత 15 రోజులుగా 11 ఏనుగులతో కూడిన గుంపు, దాని నుంచి విడిపోయిన మరో రెండు ఏనుగులు పడిపుట్లబైలు పంచాయతీ పరిధిలోని పుండ్లపల్లపల్లి, నడింపల్లి, కొండకిందపల్లి గ్రామాల్లో సంచరిస్తున్నాయని అధికారులు ఉప ముఖ్యమంత్రికి వివరించారు. ఈ ఏనుగులు వ్యవసాయ పంటలకు తీవ్ర నష్టం కలిగిస్తుండటంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం, ఒక ఏనుగుల గుంపు రహదారి దాటి మంగళంపేట బీట్‌లోకి ప్రవేశించగా, మరో రెండు ఏనుగులు చిత్తూరు వైపు కదులుతున్నాయని అధికారులు పేర్కొన్నారు. ఈ ఏనుగుల సంచారం వల్ల పాకాల, పులిచెర్ల, చంద్రగిరి మండలాల ప్రజలకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ స్పందిస్తూ, ప్రజల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, మానవ-ఏనుగు ఘర్షణలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. "ఏనుగుల కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి. అటవీ, పోలీసు, రెవెన్యూ, విద్యుత్ శాఖలు, హనుమాన్ బృందాలు సమన్వయంతో పనిచేయాలి. క్షేత్రస్థాయి బృందాలు నిరంతరం నిఘా ఉంచి, ప్రమాదం పొంచి ఉన్న గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలి" అని ఆయన స్పష్టం చేశారు. ఏనుగుల వల్ల పంట నష్టపోయిన రైతులకు తక్షణం పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి హాని కలగకుండా చూసుకుంటూనే,



ఏనుగులను సురక్షితంగా తిరిగి అటవీ ప్రాంతంలోకి మళ్లించే ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. వన్యప్రాణుల సంరక్షణతో పాటు ప్రజల భద్రత, పంటల పరిరక్షణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన ఉద్ఘాటించారు.

బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు పేరుతో పేదల భూములు కొల్లగొడితే ఊరుకునేది లేదు

మొదటి పేజి తరువాయి

బహదూర్ గూడ సమస్య కేసీఆర్ దృష్టికి వచ్చి ఉంటే వెంటనే పరిష్కారం చేసే వారన్న ఆయన ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ఒక్కసారి బహదూర్ గూడ సమస్యను తమ దృష్టికి తీసుకురాలేదని చెప్పారు. నాడు ఎమ్మెల్యేకు పూర్తి పెత్తనం ఇవ్వడంతో సమస్య వేరే వాళ్ల దృష్టికి రాలేదని పేర్కొన్నారు.

పేదలపై మాత్రమే ప్రతాపం

పట్టాలు ఇప్పించకపోతే రాళ్లతో కొట్టాలని ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ అన్నారని, ఎమ్మెల్యేలు పార్టీ మారితే రాళ్లతో కొట్టాలని రేవంత్ రెడ్డి అన్నారని.. ఇప్పుడు ఎవరిని కొట్టాలని కేటీఆర్ నిలదీశారు. మంచి పనులు చేస్తే రేవంత్ రెడ్డి పాట పెట్టుకుంటారని, మూడేళ్లు అయినా ట్యాంక్ బండ్ వద్ద కేసీఆర్ పాటలు మార్మోగుతున్నాయన్న కేటీఆర్ , పైసలు ఇస్తే పాటలు పెట్టుకుంటారా అని ప్రశ్నించారు. సీఎం, హైడ్రాకు పెద్దల భూములు, ఇండ్లు కనిపించవని, పేదలపై మాత్రమే ప్రతాపం చూపుతారని ఆరోపించారు. కేఎల్ ఆర్, బలరాం నాయక్, వివేక్ భూములు కనిపించడం లేదా అని అడిగారు.

సుప్రీంకోర్టుకు వెళ్తాం

ఫార్మాసిటీ భూములు వెనక్కు ఇస్తామన్న కాంగ్రెస్ మోసం చేసిందని, ఫ్యూచర్ సిటీలో ఎవరైనా పెట్టుబడులు పెడితే నష్టపోతారని జాగ్రత్త అని కేటీఆర్ మరోమారు వ్యాఖ్యానించారు. ఏడాదిన్నర తర్వాత కేసీఆర్ ముఖ్యమంత్రిగా అవుతారని, ఎమ్మెల్యేగా కార్తిక్ రెడ్డి చేతుల



మీదుగా బహుదూర్ గూడ రైతులకు పట్టాలు ఇప్పిస్తామని ధీమా వ్యక్తం చేశారు. బహదూర్ గూడ భూములపై కార్తిక్ రెడ్డి ఇప్పటికే హైకోర్టుకు వెళ్లారని, అవసరమైతే బీఆర్ఎస్ పార్టీ తరపున సుప్రీంకోర్టుకు వెళ్తామని కేటీఆర్ భరోసా ఇచ్చారు. "420 హామీలు ఇచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. రైతులకు పట్టాలు ఇస్తామని చెప్పి.. ఇప్పుడు భూములు తీసుకుంటున్నారు. బహదూర్‌గూడ రైతుల సమస్య గతంలో కేసీఆర్ దృష్టికి తెచ్చి ఉంటే 10 నిమిషాల్లో పరిష్కరించేవారు. బహదూర్‌గూడ భూములు ప్రభుత్వానివి అయితే పోలీసుల పహారా ఎందుకు?. ఇందిరమ్మ రాజ్యం అంటే పెద్దల భూములు ముట్టకుండా పేదల భూములు తీసుకోవటమా?. బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు పేరుతో పేదల భూములు కొల్లగొడితే ఊరుకునేది లేదు. ఈ పేదల తరపున పోరాడేందుకు బీఆర్ఎస్ ఉంది. భూములు కొనటం అమ్మడమే రేవంత్ రెడ్డికి తెలిసిన ఏకైక విద్య. ఫార్మాసిటీకి సేకరించిన భూములను రైతులకు తిరిగి ఇస్తామని గతంలో అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఫార్మాసిటీ భూములు తిరిగి ఎందుకు ఇవ్వలేదు?" - కేటీఆర్, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు

ఎయిర్ పోర్ట్ మెట్రో ఎందుకు రద్దు చేశారు

బహదూర్ గూడ రైతులకు న్యాయం చేయాలని ఇంద్రారెడ్డి హయాం నుంచి ప్రయత్నం చేస్తూ వారికి అండగా ఉంటున్నామన్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, దేగల నుంచి పిల్లలను కాపాడుకుంటున్నట్లు రైతులను కాపాడుకోవాల్సిన పరిస్థితి ఉందని వ్యాఖ్యానించారు. దీనిపై గతంలోనే కేసీఆర్ తో మాట్లాడి ఉంటే సమస్య ఎప్పుడో పరిష్కారమయ్యేదని, తిమ్మాపూర్ లో అదే తరహాలో రైతుల సమస్యను వారం రోజుల్లో పరిష్కరించారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారన్న సబిత అక్కడ తమకు గజం భూమి ఉందా? చూపుతారా? అని ప్రశ్నించారు. బుల్లెట్ ట్రైన్ గురించి మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి నాడు కేసీఆర్ హయాంలో మంజూరు చేసిన ఎయిర్ పోర్ట్ మెట్రో ఎందుకు రద్దు చేశారని నిలదీశారు. కేసీఆర్ వచ్చిన తర్వాత బహదూర్ గూడ రైతులకు ఖచ్చితంగా న్యాయం చేస్తామని తెలిపారు. ఉన్న రోడ్లు పనికి రావని శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి కొడంగల్ కు సీఎం నేరుగా వెళ్లేందుకు రోడ్డు కోసం వెయ్యి ఎకరాలు కావాలా అని ఆక్షేపించారు. బుల్లెట్ ట్రైన్ కోసం అవసరం ఉన్నంత భూమి మాత్రమే తీసుకోవాలని సూచించారు. పట్టా భూములు తీసుకుంటే చట్ట ప్రకారం పరిహారం ఇవ్వాలని, కానీ 200 - 300 గజాలు అంటే ఊరుకునేది లేదని సబిత ఇంద్రారెడ్డి హెచ్చరించారు.

కవిత గోల్ అదేనా? అందుకే ఎన్నికల బరిలోకి దిగుతున్నారా?

మొదటి పేజి తరువాయి

రక్షణ సేన అభ్యర్థులు బరిలో ఉంటారని కవిత ప్రకటించారు. దీంతో ఎవరి ఓట్లకు గండి కొట్టనున్నారన్న హాట్ టాపిక్ ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో నడుస్తుంది. కల్వకుంట్ల కవిత తన సరికొత్త రాజకీయ ప్రయాణంలో 'సామాజిక తెలంగాణ' సాధించడమే తన ప్రధాన లక్ష్యం అని ప్రకటించారు. బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చిన తర్వాత, ఆమె తెలంగాణ రక్షణ పేరుతో సరికొత్త రాజకీయ పార్టీని స్థాపించారు. ఈ నినాదంతోనే...తెలంగాణ ఉద్యమ సమయంలో ఆశించిన ఆశయాలు నెరవేరలేదని, భౌగోళిక తెలంగాణ సిద్ధించినప్పటికీ సామాజిక తెలంగాణ ఇంకా సాకారం కాలేదని ఆమె పేర్కొన్నారు.ఆమె తన కొత్త పార్టీ ద్వారా ఎన్నికల్లో పోటీ చేసి ఏమి చేయాలనుకుంటున్నారనే దానికి సంబంధించిన ముఖ్యమైన ఐదు గ్యారెంటీలు కూడా ప్రకటించారు. ప్రైవేట్ స్కూళ్లలో సైతం నాణ్యమైన, ఉచిత విద్యను అందించడం. దీర్ఘకాలిక వ్యాధులతో సహా అన్ని రకాల రోగాలకు పూర్తి ఉచిత వైద్య సౌకర్యాలు కల్పించడం. యువతలో స్వయం ఉపాధి, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి స్టార్టప్‌లకు తగిన నిధులు అందించడం. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో రైతులకు ప్రత్యేక సహాయక డెస్క్‌లను ఏర్పాటు చేసి, 'రైతే రాజు' అనే నినాదాన్ని నిజం చేయడం.వెనుకబడిన తరగతులకు, మహిళలకు, యువతకు రాజకీయంగా, సామాజికంగా సమాన అవకాశాలు కల్పించడం వంటి నినాదాలతో ఎన్నికలకు కవిత పార్టీ వెళ్లనుంది. ఎన్నికల్లో పోటీ వెనుక ఉద్దేశ్యమిదే...ఆమె నాయకత్వంలోని పార్టీ రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు, స్థానిక సంస్థలు, ఉప ఎన్నికలతో పాటు 2029 సార్వత్రిక ఎన్నికల్లోనూ పూర్తిస్థాయిలో పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 4 లక్షల ఉద్యోగాలను సృష్టించడం తమ లక్ష్యమని ప్రకటించారు గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలు మరియు ఖైరతాబాద్ ఉప ఎన్నికల వంటి స్థానిక పోరులో అభ్యర్థులను నిలబెట్టడం ద్వారా ప్రజాక్షేత్రంలో తమ పట్టును బలోపేతం చేసుకోవాలని భావిస్తున్నారు.రాష్ట్ర హక్కుల పోరాటం: కేంద్ర-రాష్ట్ర సంబంధాల్లో రాష్ట్రాలకు సమాన అధికారాలు ఉండాలని, ప్రజాస్వామ్య ఫ్రంట్‌గా ఏర్పడి ప్రజల నిజమైన ఆకాంక్షల కోసం పోరాడాలని కవిత లక్ష్యంగా పెట్టుకున్నారు. తమ అభ్యర్థులు



ఖచ్చితంగా బరిలో ఉంటారని, అయితే ఎన్నికల్లో గెలుపోటములను పక్కన పెట్టి బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలకు వ్యతిరేకంగా తాను ప్రచారంలో పాల్గొంటానని చెప్పారు. మరోకవైపు తన కుటుంబ ఆస్తుల వివరాలను ప్రతి ఏడాది ప్రకటించాలని కవిత నిర్ణయించుకోవడం మరొక విశేషం. మొత్తం మీద ఎవరి ఓట్లకు కవిత గండి కొడతారన్నది రానున్న కాలంలో తేలనుంది.

విద్యార్థులకు ఊరట- ఆరో తరగతికి త్రిభాషా విధానం నుంచి మినహాయింపు

మొదటి పేజి తరువాయి

ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జాయ్‌మల్య బాగ్చి, జస్టిస్ వి.మోహనాలతో కూడిన ధర్మాసనం ఆ వ్యవహారాన్ని విచారించింది.

ఏమిటీ త్రిభాషా విధానం?

జాతీయ విద్యా విధానం 2020, జాతీయ పాఠ్యప్రణాళిక ఫ్రేమ్‌వర్క్ 2023కు అనుగుణంగా సీబీఎస్ఈ తన భాషా విధానంలో మార్పులు చేసింది. దీని ప్రకారం విద్యార్థులు మూడు భాషలను చదవాలి. అందులో కనీసం రెండు భారతీయ భాషలు ఉండాలి. హిందీ, సంస్కృతం, తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, మరాఠీ, బంగాలీ, పంజాబీ, గుజరాతీ, ఒడియా, అస్సామీ వంటి భాషలను భారతీయ భాషలుగా సీబీఎస్ఈ పేర్కొంది. ఇంగ్లీష్, ఫ్రెంచ్, జర్మన్, అరబిక్, స్పానిష్ వంటి వాటిని ఇతర భాషలుగా వర్గీకరించింది. అయితే ఆ విధానాన్ని అమలు చేసే సమయంలో ఇప్పటికే కొన్ని తరగతుల్లో చదువుతున్న విద్యార్థుల భాషా ఎంపికల్లో మార్పులు చేయాల్సి రావడం సమస్యగా మారింది. దీనిపైనే కొన్ని పాఠశాలలు, విద్యార్థుల తరపున పిటిషన్లు దాఖలయ్యాయి.

మధ్యలో భాష మార్చడం ఎలా?

విద్యార్థులు ఇప్పటికే ఒక భాషను ఎంచుకుని కొన్ని సంవత్సరాలు చదివిన తర్వాత కొత్త విధానం ప్రకారం మరో భాషను తీసుకోవాల్సి రావడం ఇబ్బందులకు దారితీస్తుందని పిటిషనర్లు కోర్టుకు తెలిపారు. ఉదాహరణకు దిల్లీలోని ఒక పాఠశాలలో కొంతమంది విద్యార్థులు నాలుగో తరగతి నుంచి స్పానిష్ చదువుతున్నారని పిటిషనర్ల తరఫు న్యాయవాది కోర్టుకు వివరించారు. కొత్త విధానం కారణంగా వారిని సంస్కృతం చదవాల్సిన పరిస్థితి వచ్చిందని తెలిపారు. దీంతో విద్యార్థులు ఇప్పటికే ఎంచుకున్న భాషను మధ్యలో మార్చాల్సి వస్తే



వారి చదువుపై ప్రభావం పడుతుందా? పాఠశాలలకు అవసరమ

రాయలసీమ దరువు APTEL/28/A7874 www.royaleseemadaruvu.com తెలుగు దినపత్రిక

జాబ్ మేళాకు విశేష స్పందన

గుడిపాల,సెప్టెంబర్ 28 (దరువు న్యూస్):గుడిపాల మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. తమిళనాడు రాష్ట్రం రాణిపేటలోని పాన్స్ కూల్ ఇండియా లిమిటెడ్ బొమ్మల తయారీ పరిశ్రమలో ఉద్యోగాల కోసం మహిళలకు ప్రత్యేకంగా ఈ జాబ్ మేళాను గుడిపాల వెలుగు కార్యాలయంలో నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ తండ్రి, జీజేఎం చారిటబుల్ ఫౌండేషన్ డైరెక్టర్ గురజాల చెన్నకేశవుల నాయుడు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఈ ఉద్యోగ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని సూచించారు. జాబ్ మేళాలో పరిశ్రమ ప్రతినిధులు పాల్గొని అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు సుబ్బానాయుడు, నాయకులు శింబు,లలిత, తదితరులు పాల్గొన్నారు..



మెరుగైన శిక్షణ కోసం ఆటిజం కేంద్రం

భూమి పూజలో పాల్గొన్న చిత్తూరు ఎంపీ,ఎమ్మెల్యే

గుడిపాల,సెప్టెంబర్ 28 (దరువు న్యూస్):గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు మెరుగైన శిక్షణ, సేవలు అందించేందుకు గుడిపాలలో ఆటిజం కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గుమళ్ల ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ తెలిపారు. సోమవారం చిత్తూరు ఎంపీ తో కలిసి ఎమ్మెల్యే ఆటిజం కేంద్ర భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ సమగ్ర శిక్ష అభియాన్ కింద రూ.28 లక్షల వ్యయంతో ఆటిజం కేంద్ర భవనాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు మెరుగైన సంక్షేమం, అభివృద్ధి ఫలాలు అందించేందుకు కృషి చేస్తోందని పేర్కొన్నారు.అనంతరం నరహరిపేట ఉన్నత పాఠశాల విద్యార్థులతో ఎంపీ, ఎమ్మెల్యే ముఖాముఖి మాట్లాడారు. ఇటీవల క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు ఎమ్మెల్యే తరఫున రూ. 10 వేల నగదు ప్రోత్సాహకాన్ని ఎంపీ చేతుల మీదుగా అందించారు. విద్యార్థుల సౌకర్యార్థం పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు,ఎంపీడీవో శిరీష,మండల పార్టీ అధ్యక్షుడు సుబ్బానాయుడు, ధనసింగ్, బాలసుబ్రహ్మణ్యం యాదవ్, పీఏసీఎస్ అధ్యక్షుడు ప్రతాప్ నాయుడు,మాజీ ఎంపీపీలుగోళ్ల హరి ప్రసాద్, నాగరాజు యాదవ్,నాయకులు అనిల్,శింబు, ధనంజయ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



తక్షణమే స్పందించి ఆర్థిక భరోసా కల్పించిన జిల్లా కలెక్టర్

చిత్తూరు,సెప్టెంబర్ 28 (దరువు న్యూస్):ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన వినతిపై జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తక్షణమే స్పందించి ఆర్థిక సహాయం అందించేలా అధికారులను ఆదేశించారు.సోమవారం చిత్తూరు కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌కు వినతుల రూపంలో అందజేశారు.చిత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని మొరగారిపల్లికి చెందిన వరలక్ష్మి తన ఐదేళ్ల కుమారుడు రఘుబాబుకు మానసిక ఆరోగ్య సమస్యలు ఉన్నాయని, తాను నిరుపేద కుటుంబానికి చెందినందున వైద్య పరీక్షలకు ఆర్థిక సహాయం అందించాలని కలెక్టర్‌కు వినతి సమర్పించారు.దీనిపై కలెక్టర్ సుమిత్ కుమార్ తక్షణమే స్పందించి, సంబంధిత అధికారులు అర్జీదారురాలి ధ్రువీకరణ పత్రాలు, అర్హత వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, మూడు రోజుల్లోగా ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రణాళిక అధికారి, డీఆర్‌డీఏ పీడీని ఆదేశించారు.



అక్టోబర్ 9 నాటికి తుది ఓటర్ల జాబితా సిద్ధం : కలెక్టర్ సుమిత్ కుమార్

చిత్తూరు,సెప్టెంబర్ 28 (దరువు న్యూస్):ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా జిల్లాలో 1,34,307 మంది ఓటర్లకు నోటీసులు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా రోల్ అబ్జర్వర్, బీసీ సంక్షేమ శాఖ డైరెక్టర్ డాక్టర్ ఎ. మల్లికార్జునకు ఎస్ఐఆర్ ప్రక్రియపై కలెక్టర్ వివరించారు. క్షేత్ర-స్థాయిలో బీఎల్ఓలు సమగ్ర విచారణ నిర్వహించి 1,31,818 మంది ఓటర్లను అర్హులుగా గుర్తించినట్లు కలెక్టర్ తెలిపారు. మరో 2,489 మంది అనర్హులుగా గుర్తించినట్లు వివరించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను పటిష్టంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.జిల్లాలో ఫొటో ఓటర్ల జాబితా సంక్షిప్త సవ-రణ కార్యక్రమాన్ని వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. ఫారం-6కు సంబంధించి 1,566, ఫారం-7కు 110, ఫారం-8కు 859 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, ఈ నెల 30వ తేదీలోగా వాటిని పూర్తి చేస్తామని చెప్పారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సలహాలు, సూచనలు తీసుకుంటూ ఎస్ఐఆర్ ప్రక్రియను అమలు చేస్తున్నట్లు తెలిపారు.రాష్ట్రంలో ఎస్ఐఆర్ అమలులో చిత్తూరు జిల్లా మూడో స్థానంలో ఉందని జిల్లా రోల్ అబ్జర్వర్ డాక్టర్ ఎ. మల్లికార్జున తెలిపారు. అనంతరం నగరి, చిత్తూరు, కుప్పం, పలమనేరు ఆర్డీవోలతో ఎస్ఐఆర్ ప్రక్రియ అమలుపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ కలెక్టర్ వెంకటేష్, డీఆర్వో కే. మోహన్‌కుమార్, డిప్యూటీ కలెక్టర్ వెంకట సునీల్, డీపీఎం మధుసూదన్, కలెక్టర్ ఎన్నికల ఎంఆర్ఓ రాజేంద్రన్ తదితరులు పాల్గొన్నారు.



ప్రలోభాలకు లొంగొద్దు.. చదువుతోనే భవిష్యత్తు – చిత్తూరు ఎంపీ,ఎమ్మెల్యే

చిత్తూరు,సెప్టెంబర్ 28 (దరువు న్యూస్):యువత భవిష్యత్తుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భరోసా కల్పిస్తున్నాయని, విద్యార్థులు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా ఉన్నత విద్యపై దృష్టి సారించాలని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'యువత భవితకు భరోసా' కార్యక్రమాన్ని సోమవారం చిత్తూరులోని అపోలో యూనివర్సిటీలో నిర్వహించారు. కార్యక్రమానికి ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నైపుణ్యాలను పెంచుకుని భవిష్యత్తును నిర్మించుకోవాలి. ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు మాట్లాడుతూ విద్యార్థుల్లో భవిష్యత్తుపై నమ్మకం పెంపొందించడం, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం కార్యక్రమం లక్ష్యమన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు పెంచేందుకు ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోందని, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. యువత తమ సామర్థ్యాలను మెరుగుపరుచుకుని భవిష్యత్తును స్వయంగా నిర్మించుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వ పథకాల ద్వారా లభించే అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. పరిశ్రమలతో పాటు విద్యాసంస్థలు కూడా ప్రాంతీయ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. అపోలో యూనివర్సిటీ స్థాపనతో మురకంబట్టు ప్రాంతం అభివృద్ధి చెందిందని తెలిపారు. అత్యున్నత ప్రమాణాలతో విద్య అందిస్తున్న అపోలో యూనివర్సిటీ భవిష్యత్తులో డీమ్డ్ యూనివర్సిటీగా ఎదగడానికి ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డా. నితిన్ నాగార్కర్,ప్రో వైస్ ఛాన్సలర్ డా. అల్ఫ్రెడ్ అగస్టిన్, రిజిస్ట్రార్ అనిల్‌కుమార్, ఏఐఎంఎస్ఆర్ డీన్ డా. రామ్య రామకృష్ణన్, యూనిట్ హెడ్ బాలరాజ్ లు పాల్గొన్నారు.



ఎంఆర్ఐగా రవిచంద్రన్ బాధ్యతల స్వీకరణ

గుడిపాల,సెప్టెంబర్ 28(దరువు న్యూస్): గుడిపాల తహసీల్దార్ కార్యాలయంలో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా జె. రవిచంద్రన్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. పరిపాలనా అవసరాల దృష్ట్యా చిత్తూరు కలెక్టరేట్‌లో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న రవిచంద్రన్‌ను గుడిపాల తహసీల్దార్ కార్యాలయంలో ఎంఆర్ఐగా డిప్యూటేషన్‌పై నియమించారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కార్యాలయ సిబ్బంది, వీఆర్ఏలు రవిచంద్రన్‌కు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి శు భాకాంక్షలు తెలిపారు. మండల పరిధిలో రెవెన్యూ పరిపాలనకు సంబంధించిన విధులను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని రవిచంద్రన్ తెలిపారు.





ఆపరేషన్ త్రిశూల్ పై విస్తృత అవగాహన

తిరుపతి,సెప్టెంబర్ 28(దరువు న్యూస్): తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆదేశాల మేరకు ఆపరేషన్ త్రిశూల్‌లో భాగంగా జిల్లా వ్యాప్తంగా ప్రజలు, విద్యార్థులకు నేరాల నివారణ,మాదకద్రవ్యాల నియంత్రణ,మహిళల భద్రత, రోడ్డు భద్రత తదితర అంశాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.తిరుపతిలోని ఎస్వీ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక దుష్ప్రభావాలను వివరించారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, నేరాల నివారణలో యువత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.కాసాగార్డెన్ ఏపీఎస్‌డబ్ల్యూఆర్ జూనియర్ కళాశాలలో మహిళల భద్రత, మాదకద్రవ్యాల వ్యతిరేక చర్యలు, రోడ్డు ప్రమాదాల నివారణ, రోడ్డు భద్రతా నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.అదేవిధంగా తిరుపతి ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికులకు సెల్‌ఫోన్ చోరీలు, జేబుదొంగతనాలు, బ్యాగ్‌లిఫ్టింగ్ వంటి నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విలువైన వస్తువులు, మొబైల్ ఫోన్లు, నగదు, బ్యాగుల విషయంలో జాగ్రత్తలు పాటించాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా పరిస్థితులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.ఆపరేషన్ త్రిశూల్ లక్ష్యాలు, నేరాల నివారణ, మాదకద్రవ్యాల నిర్మూలన, ప్రజల భద్రతపై విస్తృత ప్రచారం నిర్వహించేందుకు జిల్లా వ్యాప్తంగా ప్రముఖ, ప్రజలకు స్పష్టంగా కనిపించే ప్రదేశాల్లో ఫ్లెక్స్ బ్యానర్లను ఏర్పాటు చేశారు.ప్రజల భాగస్వామ్యంతో నేరాల నివారణ, మాదకద్రవ్యాల నియంత్రణ, మహిళలు, విద్యార్థుల భద్రత కోసం జిల్లా పోలీసు శాఖ నిరంతరం అవగాహన కార్యక్రమాలు



పీజీఆర్ఎస్ అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలి

చిత్తూరు,సెప్టెంబర్ 28 (దరువు న్యూస్):ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో వచ్చే అర్జీలను అత్యంత నాణ్యతతో, నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం చిత్తూరు కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులను స్వీకరించారు.జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, డీఆర్ఓ కె. మోహన్‌కుమార్,అసిస్టెంట్ కలెక్టర్ వెంకటేష్, సంబంధిత ఆర్డీవోలతో కలిసి అర్జీదారుల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పీజీఆర్ఎస్‌లో మొత్తం 434 వినతులు నమోదయ్యాయని తెలిపారు. వీటిలో అత్యధికంగా 363 వినతులు రెవెన్యూ, సర్వే శాఖకు సంబంధించినవేనని పేర్కొన్నారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్‌లో వచ్చిన అర్జీల పరిష్కారంపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.నిర్ణీత గడువులోగా అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలని,ఎలాంటి అర్జీ పెండింగ్‌లో ఉండకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్ఎల్ఏ గడువు దాటిన పెండింగ్ అర్జీలను కూడా వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.శాఖల జిల్లా అధికారులు కిందిస్థాయి నుంచి అర్జీల పరిష్కారాన్ని నిరంతరం పర్యవేక్షించాలని, ఐవీఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్‌పై ప్రత్యేక దృష్టి సారించి ప్రజల్లో సంతృప్తి పెరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రెవెన్యూ,సర్వే శాఖకు 363, పోలీస్ శాఖకు 6, పంచాయతీరాజ్‌కు 8, డీఆర్‌డీఏకు 13, వ్యవసాయ శాఖకు 4, ఉద్యాన శాఖకు 5, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌కు 6, ఎంప్లాయ్‌మెంట్ అండ్ ట్రైనింగ్‌కు 3, ఏపీఎస్ఆర్‌టీసీకి 3, సివిల్ సప్లైస్‌కు 3 చొప్పున వినతులు వచ్చాయి. ఇతర శాఖలకు కూడా వినతులు నమోదయ్యాయి.ఈ కార్యక్రమానికి పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ హాజరయ్యారు.చిత్తూరు ఆర్డీవో శ్రీనివాసులునాయుడు, డీపీఎం మధుసూదన్, ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్ యు.పుల్లారెడ్డి,డిప్యూటీ కలెక్టర్ వెంకట సునీల్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయొద్దు

చిత్తూరు,సెప్టెంబర్ 28(దరువు న్యూస్):ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమంలో అందిన ప్రతి ఫిర్యాదుపై చట్ట ప్రకారం విచారణ జరిపి, నిర్దేశిత గడువులోగా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా ఎస్పీ తు-షార్ డూడి, ఐపీఎస్ పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రజలు తమ సమస్యలపై న్యాయం పొందేలా నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. సోమవారం చిత్తూరులో నిర్వహించిన పబ్లిక్ గ్రీవిన్స్ రిడ్రెస్సల్ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను జిల్లా ఎస్పీ తుషార్ డూడి, నాన్-కేడర్ ఎస్పీ రాజశేఖ-ర్‌రాజు, అడిషనల్ ఎస్పీ (ఆపరేషన్స్) ఎస్. షాను, చిత్తూ-రు ఎస్‌డీపీవో జె. వెంకటనారాయణలకు విన్నవించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఫిర్యాదును సమగ్రంగా పరిశీలించి,త్వరితగతిన విచారణ జరిపి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను చట్టబద్ధంగా పరిష్కరించాల్సిన బాధ్యత ఉ ందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మొత్తం 84 ఫిర్యాదులు అందాయి. వీటిలో చీటింగ్-11, కుటుంబ తగాదాలు-12, బంగారు ఆభరణాల దొంగతనం--1, వేధింపులు-2, ఇంటి తగాదాలు-2, భూ తగాదాలు-25, డబ్బు తగాదాలు-10, చిన్న గొడవలు-3, పోలీసు సేవలకు సంబంధించినవి-7,ఆస్తి తగాదాలు-8, బెదిరింపులు-2, దారి సమస్య-1 చొప్పున ఉన్నాయి.



అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

రూ.3.50 లక్షల విలువైన ద్విచక్ర వాహనాలు స్వాధీనం

బంగారుపాళ్యం,సెప్టెంబర్ 28 (దరువు న్యూస్):చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం పోలీస్ స్టేషన్ పరిధిలో, పరిసర ప్రాంతాల్లో ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర ముఠాకు చెందిన ముగ్గురు నిందితులను బంగారుపాళ్యం పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి సుమారు రూ.3.50 లక్షల విలువైన నాలుగు చోరీకి గురైన ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. నేరాలకు ఉపయోగించిన మరో ద్విచక్ర వాహనాన్ని కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.కాటప్పగారిపల్లి సమీపంలోని శ్రీ వారి హోటల్ వద్ద పార్క్ చేసిన సుజుకి యాక్సెస్ ద్విచక్ర వాహనం చోరీకి గురైన ఘటనపై బంగారుపాళ్యం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు సోమవారం బంగారుపాళ్యం ఇన్‌స్పెక్టర్ కత్తి శ్రీనివాసులు, ఎస్ఐ టి. ప్రసాద్, సిబ్బంది చిత్తూరు--పలమనేరు జాతీయ రహదారి-69పై వాహన తనిఖీలు చేపట్టారు.ఈ సమయంలో పోలీసులను గమనించి వెనక్కి తిరిగి పారిపోయేందుకు ప్రయత్నించిన ముగ్గురు వ్యక్తులను అనుమానంతో అదుపులోకి తీసుకుని విచారించారు. తమిళనాడు రాష్ట్రానికి చెందిన విగ్నేష్ కుమార్ సెల్వం అలియాస్ విగ్నేష్ (20), బి. చంద్రు భీమన్ (24), జి. విజయ్ (26)గా వారిని గుర్తించారు. విచారణలో ఆర్థిక అవసరాలు, చెడు అలవాట్ల కారణంగా తమిళనాడు--ఆంధ్రప్రదేశ్ సరిహద్దు ప్రాంతాల్లో ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడుతున్నట్లు వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు.నిందితులు ఇచ్చిన సమాచారంతో కటప్పగారిపల్లి క్రాస్ సమీపంలోని మూసివేసిన మహా జ్యూస్ ఫ్యాక్టరీ ప్రాంగణంలోని షెడ్‌లో దాచిన నాలుగు ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటిలో మూడు సుజుకి యాక్సెస్ వాహనాలు, ఒక టీవీఎస్ జూపిటర్ ఉన్నాయి. నాలుగు వాహనాల మొత్తం విలువ సుమారు రూ.3.50 లక్షలు. అదేవిధంగా నేరాలకు ఉ పయోగించిన బజాజ్ పల్సర్ ఎన్ఎస్-200 వాహనాన్ని కూడా స్వాధీనం చేసుకున్నారు.స్వాధీనం చేసుకున్న వాహనాల్లో బంగారుపాళ్యం పోలీస్ స్టేషన్‌కు చెందిన రెండు కేసులు, చిత్తూరు తాలూకా పోలీస్ స్టేషన్‌కు చెందిన ఒక కేసు, చిత్తూరు రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌కు చెందిన మరో కేసుకు సంబంధించిన వాహనాలు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. అరెస్టు చేసిన ముగ్గురు నిందితులను న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. ఈ ముఠా ద్వారా మరిన్ని ద్విచక్ర వాహనాల చోరీలు జరిగాయా అనే కోణంలో దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



రాయలసీమ దరువు APTEL/28/A7874

భాష్యంలో మైక్రో గ్రీన్స్‌పై అవగాహన



అనంతపురం, సెప్టెంబర్ 28, దరువు న్యూస్ :

అనంతపురం నగరంలో హౌసింగ్ బోర్డు నందు గల భాష్యం విద్యాసంస్థల్లో ఏరిస్ ఆగ్రో లిమిటెడ్ కంపెనీ జోనల్ సేల్స్ మేనేజర్ శ్రీనివాస నాయుడు విద్యార్థులకు మైక్రో గ్రీన్స్ ఎలా పెంచాలి, కోకోపీట్ ఉపయోగించడం విత్తనాలను ఎలా నానబెట్టాలి, నీరు పోయడం ఆ తర్వాత మైక్రో గ్రీన్స్ మొలకెత్తే విధానం వంటి విషయాలను ప్రాక్టికల్‌గా పిల్లల చేత చేయించి వారికి అవగాహన కల్పించారు. విత్తనాలు మొలకెత్తే విధానాన్ని పిల్లలు ప్రత్యక్షంగా తెలుసుకున్నారని, ఏరిస్ లిమిటెడ్ వారు మొలకెత్తిన మైక్రో గ్రీన్స్ తీసుకోవడం వల్ల విటమిన్లు ప్రోటీన్లు పెద్ద పరిమాణంలో లభిస్తాయని, అలాగే మొలకెత్తిన స్ప్రౌట్స్ తీసుకోవడం వల్ల హిమోగ్లోబిన్ స్థాయిలను మెరుగుపంచడం, ఎముకలు, కండరాలను బలోపేతం చేయడం శరీరంలో క్యాన్సర్ కారకాలను తగ్గించడం వంటి వివిధ ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని విద్యార్థులకు ప్రాక్టికల్‌గా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాష్యం విద్యాసంస్థల చైర్మన్ రామకృష్ణ వైస్ చైర్మన్ హనుమంతరావు, మేనేజింగ్ డైరెక్టర్ సాకేత్ రామ్, అనంతపురం జిల్లా జెడఈఓ రవివర్మ, ప్రిన్సిపల్ బాలకృష్ణ, హెచ్ఎం, ఏరిస్ ఆగ్రో లిమిటెడ్ జోనల్ సేల్స్ మేనేజర్ శ్రీనివాస్ నాయుడు సోనియా, ప్రియాంక, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

తాము ఎవరికీ హాని చేయలేదు..

- దౌర్జన్యాలు చేయలేదు.. ఇస్తే తీసుకునేవాళ్లం
- ఆపదలో ఉన్నవారిని ఆదుకున్నాం
- మీడియాతో ట్రాంజెండర్స్ ఆసిఫ్ అమ్మ.. చిట్టెమ్మ
- మతి స్థిమితం లేని చిన్నారికి ఆర్థిక సాయం





అనంతపురం, సెప్టెంబర్ 28, దరువు న్యూస్ :

సమాజంలో మూడో వ్యక్తులుగా చలా మణి అవుతున్న తమను పనిగట్టుకుని వ్యతిరేకంగా ప్రచారం చేయవద్దని, తాము ఎవరికీ ఎటువంటి హాని చేయలేదని, ఎన్నో కుటుంబాలను ఆదుకున్నామని ట్రాన్స్‌జెండర్స్ ఆసిఫ్ అమ్మ, చిట్టెమ్మ తెలిపారు. ఆపదలో ఉన్న వారికి తమ వంతు సహాయం అందిస్తూ, ప్రజలతో స్నేహపూర్వకంగా ఉంటున్నామని పేర్కొన్నారు. తమపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో సోమవారం వారు పాతపూరులోని ఆసిఫ్ అమ్మ ఆధ్వర్యంలో మీడియాతో వారు మాట్లాడారు. తాము సమాజంలో ఉంటూనే ఎన్నో ఛీత్కారాలకు గురవుతూ ఎవరిని ఎలాంటి ఇబ్బందులకు గురి చేయకుండా దుకాణాలు, ప్రజలు, వాహనదారులు ఇచ్చే చిరు కానుకలతోనే అనారోగ్య సమస్యలతో ఉన్నవారికి, పెళ్ళికాని అమ్మాయిలకు, అత్తమామల నుండి వెలి వేసిన ఆడపడుచులకు ఆర్థికంగా ఆదుకుంటూ మేము న్నామంటూ భరోసా కల్పిస్తున్నామన్నారు. సమాజంలో ఎవ్వరూ తమను ప్రతి నాయకులుగా చూడకుండా ఓ మనిషిలా గుర్తించి తమ సాధక బాధకాలను గుర్తెరిగి సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. అందులో భాగంగానే మానసికంగా బాధపడుతున్న చిన్నారికి తమవంతు సహాయం అందజేశామని తెలిపారు. మరీ ముఖ్యంగా సోషల్ మీడియాలో తమపై ఎలాంటి దుష్ప్రచారం చేయవద్దని మరి మరి విజ్ఞప్తి చేశారు. తమ జీవనోపాధి కోసం ప్రజలను ఇబ్బంది పెట్టే విధంగా ఎలాంటి చర్యలకు పాల్పడలేదన్నారు. కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవడంతో పాటు, తమకు చేతనైన మేరకు సేవా కార్యక్రమాల్లోనూ పాల్గొన్నామని తెలిపారు. తమపై అపోహలు సృష్టించకుండా వాస్తవాలను తెలుసుకోవా లని వారు కోరారు. ఇదిలా ఉండగా.. తన భర్త చనిపోగా అత్తమామల నుండి, ఆడపడుచు నుండి వెలివేసి అన్యాయానికి గురైన తనను, తన పిల్లలను అన్ని విధాల ఆసిఫ్ అమ్మ పోషిస్తూ.. తన కుటుంబ సభ్యులుగా చూసుకుంటు న్నారని బాధిత మహిళ తెలిపారు. కార్యక్రమంలో ట్రాంజెండర్స్ పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యబద్ధంగా నిరసనలు తెలియజేస్తే..

పాశవికంగా వ్యవహరిస్తారా?



- విజయవాడలో శాంతియుత నిరసన తెలియజేసిన సచివాలయ ఉద్యోగులపై ప్రభుత్వ దమనకాండ
- అనంతపురం కార్పొరేషన్ పరిధిలో డివిజన్ల విభజన
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళల గుర్తింపు తీరు అసంబద్ధంగా జరిగింది
- ప్రభుత్వ ఖజానాను టీడీపీ కార్యకర్తలకు కట్టబెట్టేందుకే ప్రభుత్వం ఇన్‌ఫ్లుయెన్సర్ పాలసీ తీసుకొచ్చిందని మండిపాటు
- వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం, సెప్టెంబర్ 28, దరువు న్యూస్ :

ప్రశాంతంగా నిరసన తెలుపున్న ఉద్యోగులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం ఏంటి? మహిళా ఉద్యోగులని కూడా చూడకుండా స్టేషన్లలో నిర్బంధిస్తారా? అని వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మండిపడ్డారు. పోమవారం అనంతపురంలోని వైసీపీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేర్చాలన్న సమున్నత లక్ష్యంతో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చారని, రాష్ట్ర వ్యాప్తంగా 1.35 లక్షల మందికి శాశ్వత ఉద్యోగాలు కల్పించడంతో పాటు వారికి సహాయకులుగా వాలంటీర్లను నియమించి ఐదేళ్ల పాటు ప్రజల వద్దకు పరిపాలన తీసుకెళ్లారన్నారు. గత ఎన్నికల ముందు వాలంటీర్లకు రూ.10వేలు జీతం ఇస్తామంటూ చంద్రబాబు హామీ ఇచ్చారు. తీరా అధికారంలోకి రాగానే వాలంటీర్లను తొలగించారన్నారు. రెండున్నరేళ్లుగా సచివాలయ ఉద్యోగులతో వెట్టిచాకిరీ చేయిస్తున్నారు. అదనపు పనిభారం మోపి మానసికంగా ఇబ్బంది పెడుతున్నారని, తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ విజయవాడలో పెద్ద ఎత్తున సచివాలయ ఉద్యోగులు శాంతియుత నిరసనకు పిలుపునిస్తే అన్ని జిల్లాల్లోనూ ఉన్నతాధికారులు బెదిరించారని, అధికారుల బెదిరింపులను సైతం ఖాతరు చేయకుండా సచివాలయ ఉద్యోగులు కదం తొక్కారన్నారు. నోషనల్ ఇంక్రిమెంట్లను మంజూరు చేసి తమను జూనియర్ అసిస్టెంట్ కేడర్‌గా గుర్తించాలని కోరడం సచివాలయ ఉద్యోగులు చేసిన తప్పా? సచివాలయ ఉద్యోగులకు నిర్దిష్టమైన ప్రమోషన్ విధానంతో పాటు జీవో నంబర్ 11ను రద్దు చేయాలి. జీవో నంబర్ 5 పై పునఃసమీక్ష చేయాలన్నారు. ఉద్యోగులతో ప్రభుత్వం వ్యవహరించిన తీరును వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. గతంలో చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలోనే బషీర్‌బాగ్‌లో విద్యుత్ చార్జీల ఉద్యమంపై ఉక్కుపాదం మోపారు. గుర్రాలతో తొక్కించి కాల్పులు జరిపించారని, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో ఉద్యోగులకు మేం అండగా నిలిచాం.. అధికారంలోకి రాగానే ఐఆర్ ప్రకటించారు. ఎప్పటికప్పుడు డీఏలు ఇచ్చాం. పీఆర్సీ కమిషన్ ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల ముందు ఉద్యోగులకు హామీలు ఇచ్చిన చంద్రబాబు ఈ రెండున్నరేళ్లుగా వాళ్లకు చేసిందేమీ లేదని, డీఏలు పెండింగ్‌లో ఉన్నాయి.. పీఆర్సీ కమిషన్ చైర్మన్‌ను కూడా నియమించలేదని, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సంక్షేమ పథకాలను అందిస్తామని హామీ ఇచ్చి ఇప్పటికీ నెరవేర్చలేదన్నారు. ప్రశ్నిస్తున్న ఉద్యోగ సంఘాల నేతలపై కూడా కక్షసాధింపు చర్యలకు దిగుతున్నారని, విజయవాడలో సచివాలయ ఉద్యోగులపై లాఠీచార్జ్ చేసిన వాళ్లపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలన్నారు. స్థానిక ఎన్నికలు వస్తున్నాయనే కొత్త పింఛన్లు అంటూ చంద్రబాబు డ్రామాకు తెరలేపారని, రెండున్నరేళ్లయినా నిరుద్యోగ భృతి ఇవ్వలేదు.. ఆడబిడ్డ నిధి అందించలేదన్నారు. డీఎస్సీ నియామకాలకు సంబంధించి స్పోర్ట్స్ కోటాలో అక్రమాలు బయటపడితే టీడీపీకి చెందిన వాళ్లను ఉసిగొల్పి దాడులకు పాల్పడుతున్నారని, అనంతపురం మునిసిపల్ కార్పొరేషన్‌లో డివిజన్ల విభజనతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళలకు సంబంధించి గుర్తింపు ప్రక్రియ అసంబద్ధంగా జరిగిందన్నారు. 50 డివిజన్లను 62 డివిజన్లుగా మారిస్తే జనాభాకు అనుగుణంగా డివిజన్ల విభజన చేయాలి. కానీ క్షేత్రస్థాయిలో అలా జరగలేదని, డివిజన్ల విభజన పరిపాలన పరంగా ఉంటుందని అందరూ భావించారు. కానీ అధికార పార్టీ నేతలు తమకు అనుకూలంగా చేసుకున్నారు. కొన్ని డివిజన్లలో 2వేల ఓట్లు ఉంటే కొన్ని డివిజన్లలో 5 వేలు ఉండడం ఏంటి? అని, అధికార పార్టీకి కావాల్సినట్లు.. నాయకులకు అనుకూలంగా ఉండేలా డివిజన్లు విభజిస్తారా? బీసీలు లేని చోట బీసీలు ఎక్కువగా ఉన్నారని, బీసీలు ఉన్న చోట్ల తక్కువగా ఉన్నారని జాబితా రూపొందిస్తే ఎలా? జిల్లా ఎన్నికల అధికారి, అనంతపురం కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్‌గా ఉన్న కలెక్టర్ ఈ విషయంలో జోక్యం చేసుకుని డివిజన్ల విభజన, కులాల గుర్తింపు నిష్పక్షపాతంగా ఉండేలా చూడాలి. మరోసారి క్రాస్ చెక్ చేయండి అని తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ప్రభుత్వ ఖజానాను దోచిపెట్టడం కోసమే ఇన్‌ఫ్లుయెన్సర్ పాలసీ తెచ్చారని, చంద్రబాబు ఇచ్చిన హామీలను, ప్రభుత్వ వైఫల్యాలను తెలియజేస్తూ సోషల్ మీడియాలో పోస్ట్‌లు పెడితే ఇదే ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టింది. కానీ ఈ రోజు సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేసుకోవడం కోసం ప్రయత్నిస్తోందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొంటామని, కూటమి పార్టీలకు వ్యతిరేకంగా ప్రజాతీర్పు ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు శేఖర్‌బాబు, చింతకుంట మధు, అనిల్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలి

- అందిన ప్రతి అర్జీని సకాలంలో పరిష్కరించాలి
- అధికారులకు జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ఆదేశం



పుట్టపర్తి, సెప్టెంబర్ 28, దరువు న్యూస్ :

ప్రజల నుంచి వచ్చే ప్రతి అర్జీ వెనుక ఒక సమస్య, ఒక కుటుంబం ఆశ, ఒక పరిష్కారం కోసం ఎదురుచూపు ఉంటుందని, అందువల్ల అర్జీలను నిర్లక్ష్యం చేయకుండా బాధ్యతాయుతంగా పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.మౌర్య భరద్వాజ్ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. సోమవారం పుట్టపర్తి రైల్వే స్టేషన్ సమీపంలోని రెవెన్యూ భవనంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి జాయింట్ కలెక్టర్ వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు పెద్ద సంఖ్యలో అర్జీలు సమర్పించారు. మొత్తం 337 అర్జీలు అందగా, వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేసి, ప్రతి సమస్యపై తగిన చర్యలు తీసుకుని పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, వినతులను పెండింగ్‌లో ఉంచకుండా సత్వరమే పరిశీలించాలని, అర్హత ఉన్న ప్రతి అర్జీకి నిబంధనల ప్రకారం పరిష్కారం చూపాలని ఆయన సూచించారు. ఒక శాఖకు సంబంధించిన సమస్య మరో శాఖతో ముడిపడి ఉంటే అధికారులు పరస్పరం సమన్వయం చేసుకుని పరిష్కరించాలని తెలిపారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం అధికారులను ఆశ్రయించినప్పుడు వారికి స్పష్టమైన సమాధానం, సకాలంలో పరిష్కారం అందేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు.

అర్జీల పరిష్కారంలో జాప్యం జరిగితే ప్రజలు మళ్లీ అదే సమస్యతో కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి వస్తుందని, అలాంటి పరిస్థితి లేకుండా అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో కొండయ్య, పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ, ఎస్‌డీసీ విజయకుమారి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

నా భార్య నుంచి కాపాడండి..

- ప్రాణ హాని ఉంది రక్షించండి !
- ఎస్పీ గ్రీవెన్స్‌లో బాధిత భర్త మహబూబ్ బాషా



అనంతపురం, సెప్టెంబర్ 28, దరువు న్యూస్ :

తన భార్య నుంచి, వారి కుటుంబీకుల నుంచి తనకు రక్షణ కల్పించి కాపాడాలని బాధిత భర్త మహబూబ్ బాషా వేడుకున్నారు. సోమవారం జిల్లా ఎస్పీ కార్యాల యంలో నిర్వహించిన గ్రీవెన్స్‌లో ఆయన పోలీసు ఉన్నతాధి కారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాధిత భర్త మహబూబ్ బాషా మీడియాతో మాట్లాడుతూ.. తన భార్య చాందిని, వారి కుటుంబీకుల నుండి తనకు ప్రాణహాని ఉందని పోలీసులు తనకు న్యాయం చేయా లంటూ కన్నీటి పర్యంతమయ్యారు. నగరంలోని పబ్లిక్ హెల్త్ అండ్ మున్సిపల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ జూనియర్ టెక్నికల్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్నానన్నారు. తనకు 2012లో తాడిపత్రికి చెందిన చాందినితో వివాహం జరిగిందన్నారు. పెళ్లయిన కొద్ది రోజులకే చాందిని మీవాళ్ల నుంచి తనతో వేరు కాపురం పెట్టాలంటూ వేధించడం మొదలు పెట్టిందన్నారు. తండ్రి చనిపోవడంతో అమ్మ, తమ్ముడిని చూసుకో వాల్సిన బాధ్యత తనపై ఉండడంతో వారిని వదిలి రావడం సాధ్యం కాదని తెగేసి చెప్పానన్నారు. పెళ్లైన మూడు నెలలకే పుట్టింటికి వెళ్ళిపోయిందని, దీంతో పెద్ద మనుషుల సమక్షంలో పంచాయతీ చేసి వేరు కాపురం పెట్టేందుకు ఒప్పించారన్నారు. పెద్దలు చెప్పినట్లుగానే వేరు కాపురం పెట్టామని, 2013లో పాప పుట్టిన తర్వాత నాలుగేళ్లపాటు సజావుగా సాగినట్లు బాధితుడు మహబూబ్ బాషా తెలిపారు. మళ్లీ 2017లో తాడపత్రికి వెళ్లి అక్కడే జీవనం కొనసాగిద్దామని చాందిని ఘర్షణ పడి వెళ్లిపోవడంతో, అప్పుడే ఫ్యామిలీ కోర్టులో కేసు దాఖలు చేసినట్లు బాధితులు తెలిపారు. అయితే భార్య విజ్ఞప్తి మేరకు కలిసి ఉంటామని చెప్పడంతో ఫ్యామిలీ కోర్టులో కేసు రద్దు చేసిందన్నారు. 2019లో తమకు బాబు జన్మించారని, తిరిగి తన కష్టాలు మొదటికి వచ్చాయన్నారు. అత్తగారింటికి రానని, తాడిపత్రిలోని చాందిని వాళ్ళ అమ్మ ఇంట్లోనే ఉంటూ తనపై తన కుటుంబీకులతో పెద్ద ఎత్తున ఘర్షణకు దిగిందన్నారు. మా కుటుంబ కలహాల కారణంగా తన తల్లికి మానసికంగా ఒత్తిడి పెరిగి గుండెకు సంబంధించిన సమస్యలు రావడంతో రెండు స్టంట్‌లు వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. చివరికి తన ఆస్తి సైతం తన పేరు మీద రాయాలంటూ భారీ వేధింపులు గురిచేస్తూ పుట్టింటికి వెళ్ళిపోయిందని వాపోయాడు. 2022 సంవత్సరంలో వాళ్ళ పెద్ద మనుషులు తన ఇంటిపై దాడి చేసి తీవ్రంగా కొట్టారని, ఈ విషయంపై నగరంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని, తదుపరి విడాకులు కావాలంటూ తాను కోర్టులో కేసు వేసినట్లు తెలిపారు. చాందిని దూరపు బంధు వులు న్యాయవ్యవస్థలో, పోలీసు వ్యవస్థలో ఉన్నత స్థాయిలో ఉద్యోగులుగా ఉన్నందున తనపై వేధిం పులు మరింతగా పెరిగాయని, తనను మానసికంగా తీవ్రంగా వేధిస్తోందని, మహిళలకు ఏదైనా అన్యా యం జరిగితే ముందుకు వచ్చి ప్రశ్నించే మహిళా సంఘాలు.. భార్య బాధితుడిగా తనకు న్యాయం చేయాలని వేడుకున్నాడు. చివరికి తన కూతురుపై కూడా అసభ్యంగా ప్రవర్తిస్తున్నానంటూ విషం చిమ్మే దుష్ప్రచారాలు చేస్తూ తనను అన్ని రకాలుగా వేధిస్తోందని, తన భార్య చాందిని, ఆమె కుటుంబీకుల నుంచి తనకు ప్రాణహాని ఉందని, తనకు ఏమి జరిగినా అందుకు బాధ్యులు వారే అంటూ ఆయన స్పష్టం చేశారు.

అభివృద్ధి పనులే మా పాలనకు నిదర్శనం : మంత్రి సవిత

- అభివృద్ధి పనులే మా పాలనకు నిదర్శనం.. మంత్రి సవిత
- సీఎస్ఆర్ నిధులతో బస్‌షెల్టర్లు, ఆర్వో ప్లాంట్లు..
- ఈశ్వర్ రబ్బర్ ఫ్యాక్టరీకి మంత్రి సవిత అభినందనలు
- బైక్ మీద వెళ్లి 11 వార్డులో పర్యటించిన మంత్రి సవిత





పెనుకొండ సెప్టెంబర్ 28, దరువు న్యూస్ :

ప్రజలకు మౌలిక వసతులు కల్పిం చడం, సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించడం, అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయడమే తమ ప్రధాన లక్ష్యమని మంత్రి సవిత తెలిపారు. పెనుకొండ లోని 11వ వార్డులో మంత్రి సవిత పర్యటిం చారు. తన ఇంటి నుండి బైక్ ర్యాలీగా పరమే శ్వరపురం, వెంకటాపురం తాండాకు చేరుకుని ప్రజలతో మాట్లాడారు. స్థానిక సమస్యలను స్వయంగా తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్య లు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ సంద ర్భంగా ఈశ్వర్ రబ్బర్ ఫ్యాక్టరీ 5లక్షల సిఎస్ఆర్ నిధు లతో నిర్మించిన బస్ షెల్టర్‌ను ప్రారంభించారు. అలాగే సుమారు రూ.5 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈశ్వర్ రబ్బర్ ఫ్యాక్టరీ సిఎస్ఆర్ నిధులతో సుమారు రూ.50లక్షల విలువైన బస్ షెల్టర్లు, ఆర్వో ప్లాంట్లు తదితర అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు.ఈ సందర్భంగా రాజమణికి మంత్రి సవిత కృతజ్ఞతలు తెలిపారు. అర్హులైన 50 మంది గ్రామస్తులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. అర్హులైన వారికి కొత్త పెన్షన్లు, గృహ నిర్మాణం తదితర సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమా లు ప్రజలకు చేరేలా, అర్హత ఉన్న ప్రతి కుటుం బానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనం అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. పెనుకొండ మున్సి పాలిటీలో సుమారు రూ.20 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీ తదితర మౌలిక వసతుల కోసం నిధులు కేటాయించామని తెలిపారు..పట్టణంలో మౌలిక వసతులను మెరుగుపరచడంతోపాటు ప్రజలకు అవసరమైన రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, రవాణా సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. మా అజెండా అభివృద్ధి, ప్రజలకు మౌలిక వసతులు, సంక్షేమం అందించడమని, గత వైసీపీ ప్రభుత్వ అజెండా నరకడం, స్కామ్‌లు, డోర్ డెలివరీ లు చేయడమని మంత్రి సవిత విమర్శించారు. ప్రజలకు ఏం చేశామో పనుల రూపంలో చూపించడం, అర్హులకు సంక్షేమాన్ని అందించడం, పెనుకొండను అభి వృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే తమ లక్ష్యమని మంత్రి సవిత స్పష్టం చేశారు.ఈ కార్య క్రమంలో అధికారులు కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భగత్ సింగ్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలి



అనంతపురం, సెప్టెంబర్ 28, దరువు న్యూస్ :

బ్రిటిష్ ప్రభుత్వం పై పోరాటం చేసి ప్రాణాలు అర్పించిన విప్లవ వీరుడు భగత్ సింగ్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలని ఏపీ స్టూడెంట్స్ జేఏసీ జిల్లా అధ్యక్షులు అమర్ యాదవ్ పిలునిచ్చారు. భగత్ సింగ్ 119వ జయంతి సందర్భంగా నగరంలో ఆర్ట్స్ కాలేజీ వద్ద ఉన్న అయన విగ్రహానికి పూలమాల వేసి అమర్‌యాదవ్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా అమర్ యాదవ్ మాట్లాడుతూ.. అవినీతి, అక్రమాల, అన్యాయాల పైన మాట్లాడాల్సిన యువత నేడు మత్తు పదార్థాలు బానిసలు అయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. 18 ఏళ్ల వయసులోనే బ్రిటిష్ వారితో పోరాడిన భగత్ సింగ్‌ను భారతదేశ యువత ఆదర్శంగా తీసుకొని ఆయన మార్గదర్శకులు పాటించాలని యువతకు పిలుపునిచ్చారు.

బొందలవాడలో ఉలవలు పంపిణీ



నార్పల, సెప్టెంబర్ 28, దరువు న్యూస్ :

మండలం పరిధిలోని బొందలవాడ గ్రామపంచాయతీ కార్యాలయం నందు సోమవారం టిడిపి జిల్లా నాయకులు ఆలం వెంకట నరసా నాయుడు చేతుల మీదుగా రైతులకు ప్రత్యామ్నాయ విత్తనాలైన ఉలవలు పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావం వల్ల రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని అందుకు కూటమి ప్రభుత్వం 80 శాతం సబ్సిడీతో రైతులకు ప్రత్యామ్నాయ విత్తనాలను అందిస్తోందని ఆలం వెంకట నరసానాయుడు పేర్కొన్నారు. ఎల్ నినో ప్రభావం మన రాష్ట్రం మీదనే కాకుండా దేశవ్యాప్తంగా వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ పశుసంవర్ధక సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

Editor, Prblished and Owned by YENUMULA KULLAYAPPA, Published for D.No. 5-76, Bhanukota, Sri Satya Sai - 515621, Printed from Jai Sriram Publications D.No. 1-3-241, Rangaswamy nagar, Ananthapuramu 515001, EDITOR : YENUMULA KULLAYAPPA Mobile : 94940 39030.